# గర్భిణీలకు సకాలంలో టీకాలు వేయాలి

- హెచ్ ఈ ఓ పవర్ రవీందర్



**నేరడిగొండ ఫిబ్రవరి 26( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో హెచ్ ఈ ఓ పవర్ రవీందర్ వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సకాలంలో టీకాలు వేయాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ పవర్ రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు సంతోష్, స్వర్ణలత,స్వాతి తదితరులు పాల్గొన్నారు.




ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 27-2-2026 | పేజీలు: 16


# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

- నిరుద్యోగ యువతీ యువకు లకు సువర్ణావకాశం
- 2000 పైగా ఉద్యోగ అవకాశా లు
- 50 కి పైగా పాల్గొననున్న కంపె నీలు
- 13 వేల నుండి 40 వేల వరకు వేతనం అవకాశం
- హైదరాబాద్,ఆదిలాబాద్, ని ర్మల్, ఆర్మూర్, మంచిర్యాల్, నిజామాబాద్, మహారాష్ట్ర, పలు జిల్లాలలో ఉద్యోగ అవ కాశాలు
- మార్చి 10 ఆదిలాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్ లో మెగా జాబ్ మేల ఏర్పాటు
- పోస్టర్ ను ఆవిష్కరించిన జి ల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యం లో నిరుద్యోగ యువతీ యువ కులకు ముఖ్యంగా ఆదివాసి యువతి యువకులకు అభి వృద్ధి చెందాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మార్చి పదవ తారీఖున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో భా రీ స్థాయిలో మెగా జాబ్ మే ళా నిర్వహించడం జరుగు తుంది. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సు వర్ణ అవకాశాన్ని వినియోగిం చుకొని ఉద్యోగ అవకాశాలను పొం దవలసిందిగా సూచించా రు. ఈ జాబ్ మేళా లో 50 కి పైగా కంపెనీల ద్వారా రెండు వేలకు పైగా ఉద్యోగాలను క ల్పించనున్నట్లు తెలిపారు. వారి వారి చదువులను బట్టి, ఉద్యోగాన్ని బట్టి, స్థాయిని బ ట్టి, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా జీతభ త్యాలు 13 వేల నుండి 40,0 00 వరకు ఉండనున్నట్లు తెలి పారు. గురు వారం జిల్లా కు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాం స్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి)

5లో

# పసిపాపను చంపిన కులోన్మా దులను వెంటనే శిక్షించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26,( ప్రజా జ్యోతి):** నగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రా మంలో బీసీ చాకలి కు టుంభం పై దాడిచేసి ,రెండు నెలల పసికందు మరణానికి కారణమైన అగ్రకుల ఆహాం కారులైన శ్రీధర్ రెడ్డీ , మద్దు యసుదన్ రెడ్డీ , శ్రీకాంత్ రెడ్డీ , యవి ష్ణు వర్ధన్ రెడ్డీ లతో పాటు నిందితులందరిపై మర్డర్ కే సు ,ఎస్ .సీ ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించా హాలని ,బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరి హారం అందించాలని, కుటుం భంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వా లని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తూ స్థానిక పార్టీ కార్యాల యం నుండి, ర్యాలీగా వెల్లి , బస్టాండ్ ఎదురుగా గల జాతీ య రహాదారిపైనా నిరసన చే పట్టారు. సర్పంచ్ కాంగ్రెస్ వాడు కావడం ,రెడ్డీ సామాజిక వర్గం కావడమే అరెస్టు వెనుకాల జాప్యం తప్పా మరోకటి లేద ని అయన అన్నారు. తెలంగా ణ రాష్ట్రంలో ఎస్సీ. ఎస్టి. బీసీ ల ప్రాణాలకు విలువ లేదా అ ని ప్రశ్నించారు. పసి పాపను చంపిన నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలనీ , బాధిత కు టుంబానికి యాభై లక్షల రూ పాయల నష్టపరిహారం అం దించాలని, కుటుంభం లో ఒక రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వా లనీ , కేసులో నిర్లక్ష్యంగా వ్యవ హరించిన పోలీస్ అధికారు లపై చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ సీనియర్ నా యకులు బండి దత్తాత్రి , జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సురేం దర్ , ఆర్. మంజుల, ఎన్. స్వామీ , నాయకులు పండు గ పొచ్చన్న కే. ఆశన్న , ఆరిఫా బేగం, రాధ, రాములు, గంగా రాం తదితరులు పాల్గొన్నా రు .



# నిజాయితీ నిరూపించుకున్న ఎక్సైజ్ అధికారులు?

- కొండను తవ్వి ఎలుకను పట్టిన ఎక్సైజ్ అధికారులు?
- కొమురం భీం జిల్లాలో ఒక్క మొగడ్ దగడ్ గ్రామంలోనే ఒక బెల్ట్ షాపు నడుస్తుందట? మిగతా ఎక్కడ నడుస్త లేవట ?
- పుట్టగోడుగ్గుల్లా గ్రామాలలో బెల్ట్ షాపులు...
- ఇష్ట రాజ్యాంగ వైన్ షాపు నుండి ద్విచక్ర వాహనల పై అక్రమ రవాణా, తరలింపు....

**చింతలమానేపల్లి: ఫిబ్రవరి 26,:(ప్రజాజ్యోతి ):** కోమరంభీం భీం ఆసిఫాబాద్ జిల్లా నిషేధం & ఎక్సైజ్ అధికారి బి. జ్యోతి కిరణ్ యొక్క అదేశాల ప్రకారం సిర్పూర్-టి, కౌటాల, బెజ్జూర్ మండలాలలోని మద్యం షాపులలో తనిఖీలు నిర్వహించగా మద్యం షాపులలో నిబంధనల ప్రకారం మద్యం విక్రయిస్తున్నారని, మద్యం షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయా లుగాని, కల్తీ మద్యం, మద్యం వ్యాపారుల సిండికేట్ గాని లేవని కాగజ్ నగర్ ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. బెల్టు షాపులపై దాడులు నిర్వహించి మొగడ్ దగడ్ గ్రామానికీ చెందిన సీడం రీనాపై కేసు నమోదు చేసామని, మద్యం వ్యాపారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవకుండా చట్ట ప్రకారం మద్యం వ్యాపారం నిర్వహించాలని, కాగజ్ నగర్ ప్రో హిబిషన్,ఎక్సైజ్ సీఐ వి. రవి తెలిపారు. కల్తీ మద్యం, అక్రమ మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ మద్యం మరియు నాటుసారాయి అమ్మిన వారి వివరాలు తెలపాలని ఎక్సైజ్ సీఐ తె లిపారు. ఎక్సైజ్ అధికారులకు ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున జీతాలు వస్తున్నాయి.కానీ వారు ప్రజలను ఎక్కడ బెల్ట్ షాపులు నడుస్తున్నాయి? ఎక్కడ అక్రమంగా మద్యం అమ్ముతున్నారు? అని తెలుసుకునే డ్యూటీ వారిది కాదా? అక్రమ, కల్తీ, బెల్ట్ షాపుల వివరాలు ప్రజలను అడుగుతున్నారు. వారు చేస్తున్న డ్యూటీ ఏంటిది? వాళ్ళ ఆఫీసుల, పోలీసు స్టేషన్ల ముందు మహిళలు పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకాలు చేసినా కూడా స్పందించని, ఈ అధికారులు బెల్ట్ షాపులపై దాడులు చేస్తామనడం విడ్డూరంగా ఉందని ప్రజలు చర్చించు కుంటున్నారు. వీరికి తెలియదా ఎక్కడ బెల్ట్ షాపులు నడుస్తున్నాయో? ఎక్కడ అక్రమంగా మధ్యము అమ్ముతున్నారో?వీరికి మామూలు ముడుతున్నందునే పిల్లి పాలు తాగినట్టు వీళ్ళు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 26, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. గురువారం చెన్నూర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, టి.జి.ఎస్.డబ్ల్యూ. రెసిడెన్షియల్ పాఠశాల/జూనియర్ కళాశాల (బాలికలు)లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మార్చి 16 వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా మొత్తం 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి 5,372 మంది, ఒకేషనల్‌కు 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్‌కు 5,227 మంది, ఒకేషనల్‌కు 830 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. పరీక్షల పకడ్బందీ నిర్వహణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ అమలు చేయాలని, కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పరీక్ష సమయాలకు అనుగుణంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి ద్వారా బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.



ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నాపత్రాలుజవాబు పత్రాల సురక్షిత రవాణా కోసం తపాలా శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణను కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా చేపట్టిన ఈ ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కల్వట్ నిర్మాణానికి భూమిపూజ చేసిన - ఎమ్మెల్యే

**నేరడిగొండ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలోని పెద్దమ్మ రోడ్డు వాగు పై 20 లక్షల రూపాయల వ్యయంతో సీసీ కల్వట్ నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే కల్వట్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది.అని



అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సజన్,మాజీ జడ్పీటీసీ జహీర్,మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, నానక్ సింగ్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



# అరైవ్అలైవ్'' రెండో విడతలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు

- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 26, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా కేంద్రం ఐబీ చౌరస్తాలో గురువారం "అరైవ్అలైవ్" రెండో విడత కార్యక్రమంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలను నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రతి వాహనదారుడు సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడం ప్రధాన లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. సురక్షిత ప్రయాణం ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ ప్రమోద్ రావు, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షకు ఇద్దరు గైర్హాజరు



**దండేపల్లి,ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం 155 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. వారిలో 153 మంది హాజరయ్యారని, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిబంధనల మేరకు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

# కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌కు బదిలీ

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** గత రెండేళ్లుగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అదనపు కలెక్టర్‌గా సేవలందిస్తున్న దీపక్ తివారి (ఐఏఎస్)ను ప్రభుత్వం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసింది. జిల్లాలో తన పదవీకాలంలో పరిపాలనా వ్యవహారాల్లో చురుకుగా వ్యవహరించిన ఆయన, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయనను వికార్ఆబాద్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ బదిలీ చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు. వికార్ఆబాద్ జిల్లాలో కూడా సమర్థవంతమైన పరిపాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్**



**మంచిర్యాల, 26, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** గత 40 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా బీసీల డిమాండ్లపై ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ, కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ), రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, అలాగే గతంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వాలు కూడా బీసీలకు సంబంధించిన ఒక్క డిమాండ్‌ను కూడా పరిష్కరించలేదని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీల సామాజిక రక్షణ భద్రత కోసం బీసీ యాక్ట్ అమలు చేయాలని ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు సాగుతున్నా, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బీసీల న్యాయమైన డిమాండ్లపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీ యాక్ట్ ఏర్పాటు దిశగా చట్టం చేయబోతున్న నేపథ్యంలో, బీసీ సమాజం తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు సరైన రక్షణ లేకపోవడం వల్ల గతంలో వరంగల్‌లో యాదవ్ యువతి అత్యాచారానికి గురై హత్యకు గురైన ఘటన, ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మర జాతరలో రాజకుల కుటుంబానికి చెందిన రెండు నెలల పసికందు మృతి వంటి అనేక ఘటనలు చోటుచేసుకున్నాయని అన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో మరెన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు సామాజిక రక్షణ భద్రత కల్పించేందుకు తక్షణమే బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తోందని తెలిపారు. డిమాండ్‌ను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, శాఖపురి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# టెన్- షన్ పడొద్దు..



- అసాధ్యం మీ డిక్షనరీ లో ఉండకూడదు
- పణాళికతో చదివితే విజయం ఖాయం
- పరీక్షల సమయంలో సరైన ఆహారం,నిద్ర, మంచి వాతావరణం లో ఉండేలా చూసుకోవాలి.
- ప్రశ్నపత్రం వచ్చాక అన్ని చదివి, అర్థం చేసుకుని, సులభమైన
- వాటిని మొదటగా రాయండి
- భయం వీడితే, విజయం పొందినట్టే

**మామడ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** మామడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక సదస్సును పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా "ప్రేరణాత్మక సెషన్" నిర్వహించారు. ఈ కార్యక్రమం మామడ ఉన్నత మమడ పాఠశాలలో జరిగింది. కార్యక్రమంలో మామడ కేజీవిబి విద్యార్థులతో పాటు , మహాత్మ జ్యోతి పూలే పాఠశాల విద్యార్థులు మరియు మామడ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ సురేష్ అల్లాడి (అల్లాడి మైండ్ క్లినిక్) విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు, విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, సమయపాలన, పునరావృత అభ్యాసం, ప్రశాంతమైన మానసిక స్థితి విజయానికి ప్రధాన మూలకాలు అని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం, లోతైన శ్వాసాభ్యాసం చేయాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, మొబైల్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధేశించుకుని క్రమబద్ధమైన చదువుతో ముందుకు సాగితే విజయం సాధ్యమని ప్రేరణాత్మకంగా తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి యం. ఈ . ఓ , ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని, పరీక్షల్లో అనుసరించాల్సిన విధానాలు, ప్రశ్నాపత్రం విశ్లేషణ, సమాధానాల రచనా పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపబడగా, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే నమ్మకం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.



# అంకుసాపూర్ మెడికల్ కాలేజ్ క్యాంటీన్‌ను పరిశీలించిన సర్పంచ్ గంగారం

**ఆసిఫాబాద్, టౌన్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** అంకుసాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గంగారం గురువారం స్థానిక మెడికల్ కాలేజ్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో కాలేజ్ క్యాంటీన్ సదుపాయాలు, విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను ఆయన పరిశీలించారు. సర్పంచ్ గంగారం క్యాంటీన్ నిర్వహణలో శుభ్రత, పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు కలసి భోజనం చేసేందుకు సౌకర్యవంతమైన వాతావరణం ఉండేలా చూసి, ఆరోగ్యకరమైన భోజనం అందించడం ముఖ్యమని చెప్పారు. సందర్శన ద్వారా కాలేజ్‌లోని క్యాంటీన్ సేవల నాణ్యత పెంపొందించేందుకు తీసుకోవలసిన చర్యలను గుర్తించాలని సర్పంచ్ గంగారం కోరారు.

# జాతీయ సేవా పథకం శిబిరాల ద్వారా సేవలు అందించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**




**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి):** జాతీయ సేవా పథకం శిబిరా ల ద్వారా ప్రజలకు సేవలు అందించాలని ఉట్నూర్ సమ గ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రా జెక్టు అధికారి యువరాజ్ మ ర్మాట్ అన్నారు. బుధవారం ఉట్నూర్ లోని ఐ టి డి ఎ కా ర్యాలయంలో ఉప సంచాల కులు జాదవ్ అంబాజీ, జాతీ య సేవా పథక నిర్వాహకురా లు కొరిమి ప్రత్యూష,ఉట్నూర్ గిరిజన గురుకుల డిగ్రీ (బాలి కల) కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవా ణి లతో కలిసి ఉట్నూర్ గిరిజ న గురుకుల డిగ్రీ (బాలికల) క ళాశాల, జాతీయ సేవా పథ కం (వాలంటీర్స్) స్వచ్ఛంద సే వకులకు టీ-షర్టులను అంద జేశారు. ఈ సందర్భంగా ప్రాజె క్టు అధికారి మాట్లాడుతూ జా తీయ సేవా పథకం శిబిరాల ద్వారా ప్రజలకు సేవలు అం దించాలని తెలిపారు. ఉట్నూ ర్ పరిధిలోని నాగపూర్ గ్రామ పంచాయతీలో సేవా కార్యక్ర మాలు సక్రమంగా నిర్వహిం చాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారు లు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి పుష్కరాల నిర్వహణకు పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ జానకి షర్మిల**

**ఖానాపూర్ ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లోలోని గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంను దర్శించుకోవడానికి, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రాంతాల వారీగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పుణ్యస్నానాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆదేశించారు. భక్తులకు వసతి, త్రాగునీరు, శాశ్వత, మొబైల్ టాయిలెట్లు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని, జిల్లాలోని అన్ని



పుష్కర ఘాట్ల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేపట్టిన పనులను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, పటిష్ట నిఘా ఉంచుతామని వివరించారు. భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు పూర్తి చేసుకునేలా పోలీసు శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపివో శ్రీనివాస్, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, బాసర ఆలయ ఈవో విజయ రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు – పక్కృతి ప్రేమికుడు – గంగయ్య

**సమాజ సేవలోనే ఆనందం**

**నేరడిగొండ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి ):** అడుగు తీసి అడుగు వేస్తే స్వార్థంతో ఆలోచిస్తున్న సమాజం,వి వేలాది రూపాయల వేతనం ఇచ్చిన కమిట్మెంట్ తో పనిచేయకుండా కాలం వెళ్లదీస్తున్న ఉద్యోగులున్న కాలం,వి ఉపాధి హామీ హరితహారం కార్యక్రమంలో వేతనాలు ఇచ్చి వృక్షమిత్రాలను నియమించిన చావు బతుకులను చూస్తున్న మొక్కలు ఏం చేస్తే నాకేం వస్తుంది. ఎందుకోసం నేనేం చేయాలి అనే భావం బలపడుతున్న ఇట్లాంటి కాలంలో నిస్వార్థంగా నయా పైసా ఆశించకుండా ఎలాంటి స్వలాభా పేక్ష లేకుండా కుప్టి గ్రామానికి చెందిన కొయ్యడి గంగయ్య యాదవ్ బతుకుదెరువు కోసం చిన్న కిరాణా కొట్టును నిర్వహిస్తూ నిబద్ధత గల సామాజిక సేవకుడిగా ఉదయం ఐదు గంటలకు లేచిన వెంటనే తన దినచర్య గా కుప్టి బస్టాండ్లో బస్ షెల్టర్ లను ముందుగా శుభ్రం చేసి తన కిరాణా కొట్టుకు వెళ్తారు.అక్కడ వీలు చిక్కించుకుని గత 11 సంవత్సరాలు గా మొక్కలు నాటుతూ వాటిని పెంచుతున్నారు.ఆయన నాటిన మొక్కల్లో రావి జువ్వి మర్రి వేప సుబాబుల్ తో పాటు పండ్ల మొక్కలు కూడా నాటి వాటిని పెంచుతున్నారు. అవి ఇప్పుడు ఏపుగా పెరిగి కుప్టి బస్టాండ్లో వేసవిలో నీడనిచ్చి ప్రయాణికుల సేద తీరుస్తున్నాయి. దాదాపు ఆయన ఇలా 300 మొక్కలు నాటి వాటిని పెంచి పకృతి ప్రేమికులుగా నిలుస్తున్నారు. అంతేకాకుండా వేసేవిలో ప్రయాణికుల దప్పిక తీర్చడానికి చలివేంద్రాలు కూడా నడపడం ఆయనకు అలవాటు దాతల సాయంతో కూర్చోవడానికి 10 కుర్చీ బల్లలు కూడా ఏర్పాటు చేశారు. కుప్టి బస్టాండ్ నుంచి ప్రతి రోజు కుప్టి,కుమారి, గాజిలి,గాంధారి, తర్ణం , కౌఠ , రాంపూర్,దేమ్మ తదితర గ్రామాల నుంచి వివిధ పనులరీత్యా వందలాదిమంది నిర్మల్ అదిలాబాద్ నిజామాబాద్ వెళుతుంటారు. కానీ ఇక్కడ ఎక్స్ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను చూసి ప్రజా ప్రతినిధుల అధికారుల సహకారంతో ఎక్స్ప్రెస్ బస్ స్టాప్ ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారు. గత ఆరు సంవత్సరాలుగా ఉగాది పర్వదినాన ఉగాది పచ్చడి ఉచితంగా పంపిణీ చేస్తారు. ఆయన బతుకుదెరువు కోసం 2010 వరకు గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ పని చేస్తూ రోజు తాను తెలంగాణ ఉద్యమ వార్తలు చూసేవాడినని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలని తనకు బలమైన ఆకాంక్ష ఉండేదని ఈ ఆకాంక్ష నెరవేర్చడంలో కెసిఆర్ పాత్ర బలమైనదని అప్పటినుంచి వారు తనకు ఇష్టమైన నాయకులుగా మారారని చెప్పుతూ తాను తన స్వగ్రామానికి తిరిగి వచ్చిన తర్వాత పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నానని అదే కృతజ్ఞత భావంతో మే 14/05/ 2015 నుంచి జూన్ 02/06/ 2015 వరకు( 18) రోజులు కుప్టి అమరవీరుల స్తూపం నుంచి తెలంగాణ భవన్ వరకు పాదయాత్ర చేసి కెసిఆర్ ను కలిశారు.కలిసి వారి మెప్పు పొందారు. వారి మీద ప్రేమతో కెసిఆర్ మినీ పార్కుగా నామకరణం చేసి ప్రతి ఏడు మొక్కలు నాటుతూ, వాటిని నీళ్లు పోస్తూ బతికించడంతో అవి ఎదిగి ఆ ప్రాంతంలో ఆకు పచ్చదనంతో అందాలు విరజింపుతున్నాయి.వి ఈ సందర్భంగా( ప్రజాజ్యోతి ప్రతినిధి)ఇలా సామాజిక కార్యకలాపాలు ఏమి ఆశించకుండా ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించగా మనుషులు ప్రతి దాంట్లో స్వార్థం వెతుకుతున్నారని కానీ తాను అలా భావించకుండా మానవ జీవితాన్ని సార్థకం చేసుకోవడానికి కొద్దిగా నైనా తన వంతుగా మానవ మనుగడకు ఆక్సిజన్ అందించే చెట్లు దైవంతో సమానమని భావించి వాటిపై ప్రేమతో వాటిని నాటితో బతికిస్తున్నానని అంతేకాకుండా తనకు వీలు పడే సమయాన్ని సామాజిక సేవకు వినియోగిస్తున్నానని మొక్కల్లోనే దైవాన్ని చూసుకుంటున్నానని ఆయన అన్నారు తనకు ఇష్టమైన నాయకుడు కేసీఆర్ పేరు ఏర్పాటుచేసిన మినీ పార్క్ ను ఒక్కసారైనా వారు దర్శించాలని తన కోరికని వారు దర్శిస్తే తన జీవితం ధన్యమవుతుందని అన్నారు. వారి సామాజిక సేవను పలువురు అభినందిస్తున్నారు.





# మంత్రి జూపల్లి కి ఘణ స్వాగ తం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం చెనాక పోరాట ప్రాజెక్టు దగ్గర ఇండస్ట్రీ అబ్ కొరకు భూములను చూడటానికి ఏ రియల్ సర్వే కొరక వచ్చిన రా ష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి ముఖ్యమం త్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి లకు ఆదిలాబా ద్ హెలిప్యాడ్ దగ్గర ఘన స్వాగతం పలికారు. అనంత రం డిసిసిబి మాజీ చైర్మన్ అ డ్డి భోజారెడ్డి, తలమడుగు మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తదితరులు కూడా మంత్రి కి ఘన స్వాగతం పలికి శాలు వాతో ఈ సందర్భంగా సన్మా నించి సత్కరించారు.

# మాకోడా లో ఘణంగా హను మాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

**హాజరైన కంది శ్రీనివాస రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి):** జైనథ్ మండలం మాకోడా గ్రా మంలో గురువారం హను మాన్ విగ్రహం ప్రతిష్మాపన మహో త్సవం వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి హాజర య్యారు. కంది శ్రీనివాసరెడ్డి గురువారం జైనథ్ మండలం లో విస్తృతంగాపర్యటించారు. మండలంలోని మాకోడా గ్రా మంలోని శ్రీ ఆంజనేయ సహి త శివాలయంలో విగ్రహ ప్రతి స్టాపన మహోత్సవ కార్యక్ర మానికి హాజరయ్యారు. ఆల య కమిటీ సభ్యులు, గ్రామ స్తులు స్థానిక కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు కంది శ్రీనివాస రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ జనగ రామన్న, గ్రామ స్తులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, జైనథ్ మార్కె ట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, జైనథ్ ఆలయ కమిటీ చైర్మన్ రుకేష్ రెడ్డి, రాందాస్ నాక్లే, సింగిరెడ్డి రామ్ రెడ్డి, గంగారె డ్డి, భీంరెడ్డి, రితేష్ రెడ్డి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# సహాయం అన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ.. ఆదుకుంటున్న ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్

- ఆదివాసీల అభివృద్ధికి పాటు పడుతున్న ఎస్ఐ
- ఆదివాసి మహిళా క్రీడాకారు లకు 2 ఆర్చరీ కిట్లు అందజేత
- 500 మంది పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లకు
- పరీక్షల సందర్భంగా ఉచి తంగా పరీక్షా మెటీరియల్
- 8 మంది మహిళా క్రీడాకారు లకు ఉచితంగా ట్రాక్ సూట్స్
- అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి):** 24 గంటలు పోలీసు విధులు నిర్వహిస్తూ ప్రజారక్షణలో తన వంతు పాత్ర పోషిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో పాటు పడుతూ ఉన్నటువంటి యు వ ఎస్సై వి విష్ణువర్ధన్, ఆది లాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఎచ్ ఓ గా విధులు ని ర్వర్తిస్తున్నారు. మొదటి నుం డి జిల్లాలో చురుకుగావిధులు నిర్వర్తిస్తూ, ఆదివాసీల అ భి వృద్ధికి పాటు పడుతూ విశేష మైన కృషి చేయడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఆదివాసీ ల అభివృద్ధికి విద్యార్థుల పరీ క్షలకు పరీక్ష సామాగ్రి, క్రీడారం గంలో అభివృద్ధి చెందడానికి మహిళా క్రీడాకారులకు ఆర్చ రీకిట్లను, ఎనిమిది మంది క్రీ డాకారులకు ట్రాక్ సూట్స్ లాం టి సహాయ సహకారాలు అం దజేశారు. పదవ తరగతి పరీ క్షలకు సంసిద్ధమవుతున్న ప్ర భుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కే లు, ఎగ్జామ్ మెటీరియల్ అం దజేసి వారి పరీక్షలకు శుభా కాంక్షలు తెలియజేశారు. ఆది వాసి మహిళా క్రీడాకారులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెం ది తెలంగాణ రాష్ట్రంలోని జి ల్లా పేరు కీర్తి ప్రతిష్టలను పెం పొం దించేందుకు కృషి చేయా లని తన వంతు పాత్ర పోషి స్తూ, రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో ఆర్చరీ క్రీడలలో ప థకాలను సాధించిన చించు ఘాట్ ఆశ్రమ పాఠశాలలో చ దువుతున్న విద్యార్థినిలు సి డాం రామకల, పెందూర్ రూప లకు 20వేల విలువ చేసే ఆ ర్చరీ కిట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా అందజేశారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని జిల్లా ఎస్పీ సూచిం చారు. ఈ విద్యార్థినిలు గతం లోనే జాతీయస్థాయిలో, రా ష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని గెలుపులో తమ వంతు పాత్ర పోషించారు. విద్యార్థినిల అభి వృద్ధికి సహకరించిన ఎస్ఐ వి విష్ణువర్ధన్ చర్యలను జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ప్రత్యే కం గా అభినందించారు. భవిష్య త్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తూ ఉండాల ని సూచించారు. ఈ కార్యక్ర మంలో గిరిజన క్రీడల అధికారి కే పార్థసారథి,ఆర్చరీ శిక్షకులు కాత్లె మారుతీ పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 26 ,( ప్రజాజ్యోతి ):** గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంను దర్శించుకోవడానికి, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రాంతాల వారీగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పుణ్యస్నానాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆదేశించారు. భక్తులకు వసతి, త్రాగునీరు, శాశ్వత, మొబైల్ టాయిలెట్లు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని, జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్ల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేపట్టిన పనులను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, పటిష్ట నిఘా ఉంచుతామని వివరించారు. భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు పూర్తి చేసుకునేలా పోలీసు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపివో శ్రీనివాస్, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, బాసర ఆలయ ఈవో విజయ రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

ముఖ్యమంత్రి సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు, ఆది లాబాద్ ఎంపీ జీ నగేష్, ఎ మ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, పుర ప్రము ఖులు కలిసి పోస్టర్ ను ఆవి ష్కరించారు. నిరుద్యోగ యు వతీ యువకులకు వచ్చిన ఈ సదవకాశాన్ని వినియోగించు కొని ఉద్యోగాన్ని సాధించాలని తెలిపారు. ఈ ఉద్యోగాలు ఆ దిలాబాద్ జిల్లా కేంద్రంతో పా టు హైదరాబాద్, నిర్మల్, ఆ ర్మూర్, మంచిర్యాల్, ఉట్నూ ర్, నిజామాబాద్, మహారాష్ట్ర లతో పాటు పలు జిల్లాలలో ఈ ఉద్యోగాలు చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. పోస్టర్ లో ఇచ్చినటువంటి క్యూఆర్ కోడ్ ఆధారంగా నిరుద్యోగులు త మ వివరాలతో రిజిస్ట్రేషన్ చే సుకోవాల్సిందిగా పిలుపు ని చ్చారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రి యలో వ్యక్తిగత వివరాలు వా రి పేరు, మొబైల్ నెంబర్, ఇ మెయిల్ అడ్రస్, ఎక్స్పీరి య న్స్, టెక్నికల్ స్కిల్స్, డ్రైవింగ్ స్కిల్స్ తదితర వివరాలను పొందుపరచవలసి ఉంటుం దని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ స్థాయిలకు తగ్గట్టు ఉద్యోగా లను ఎంచుకోవచ్చు అని సూ చించారు. ఈ ఉద్యోగ అవకా శాలు ప్రతి ఒక్కరికి ఉన్నందు న నిరుద్యోగులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించు కొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. https://docs.google.com/forms/d/e/1FAIpQLScKBZmAt_Lw0DZ5X_FAFa3dw6mH7Cvf1ytY1ZSzgBvWmNiqKg/viewform తెలియజేసిన లింకును ఉపయోగించి అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీ ఎ స్పీ పోతారం శ్రీనివాస్, సిఐ లు ప్రేమ్ కుమార్, జి శ్రావణ్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు అభయ

- జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి):** అభయ కార్యక్రమం ద్వారా జి ల్లాలో పూర్తిగా బాల్య వివా హాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ఆ పథకం ను అందుకే ఉపయోగించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.రాష్ట్ర ఎ క్సైజ్, పర్యాటక, సాంస్కృతి క శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువా రం ఆదిలాబాద్ జిల్లాలో ప ర్యటించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి, భీంపూ ర్, బోరజ్ మండలాల పరిధి లోని హట్టిఘాట్ పంప్ హౌస్, చనాకా-కోరాట బ్యారేజ్ ప్రాం తాలను ఏరియల్ సర్వే ద్వా రా క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం హట్టిఘాట్ పంప్ హౌస్ వద్ద క్షేత్రస్థాయిలో పర్య టించి, ప్రాజెక్టు పనుల పురోగ తిపై అధికారులతో సమీక్షా స మావేశం నిర్వహించారు. ప్రా జెక్టు సందర్శన అనంతరం, బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన “అభయ” కార్యక్రమా న్ని మంత్రి ప్రారంభించారు. “చిన్నారి బాల్యాన్ని కాపాడు కుందాం బాల్య వివాహాల ను నిలుపుదల చేద్దాం” అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా బాల్య వివాహ నిరోధక చట్టం 200 6 పై ప్రజల్లో విస్తృత అవగా హన కల్పించనున్నారు. ఈ సందర్భంగా చట్టానికి సంబం ధించిన వివరాలు, అత్యవస ర హెల్ప్‌లైన్ నంబర్లు (1098, 112, 100) పొందుపరిచిన ప్రత్యేక పోస్టర్లను మంత్రి ఆవి ష్కరించారు. బాల్య వివాహా ల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేమ నరేందర్ రెడ్డి, పి. సుదర్శన్ రెడ్డి, టీ జీ ఐఐసీ ఎండీ కె. శశాంక, ఆది లాబాద్ ఎంపీ జి. నగేష్, ఎ మ్మెల్యే పాయల్ శంకర్, ము న్సిపల్ చైర్ పర్సన్ అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజే శ్వర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావ్ రాథోడ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ఆర్డీఓ స్రవంతి, తహ సిల్దార్లు శ్రీనివాస్, రాజేశ్వరి, నలందప్రియ తదితరులు, వివిధ శాఖల ఉన్నతాధి కారు లు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌ను బాల్య వివాహ రహిత జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దేం దుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రెవెన్యూ గార్డెన్ లో బాల్య వివాహ నిరోధక అధికారులకు నిర్వహించిన అభయ అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ, మండల, పట్టణ స్థాయిల్లో బాలల సంరక్షణ కమిటీలు ప్రతి నెలా విధిగా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. సమావేశాల మినిట్స్ బుక్‌ను పక్కాగా నిర్వహించాలని, బాధ్యతల మార్పిడి సమయంలో ఈ రికార్డులను అప్పగించాలని స్పష్టం చేశారు. కేవలం గణాం కాలకే పరిమితం కాకుండా, బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్న 'హాట్ స్పాట్' ప్రాంతాలను గుర్తించి, అక్కడ వివాహాలు జరగడానికి గల మూల కారణాలను విశ్లేషించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల పై ప్రజల్లో అవగాహన కల్పిం చేందుకు కళా జాతరలు, రంగోలి పోటీలు, వ్యాస రచన పోటీలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. వివా హాలకు సహకరించే పురోహితులు, ఇమామ్‌లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, క్యాట రర్లు, శుభలేఖలు ముద్రించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవ సరమైతే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదే శించారు. బాల్య వివాహాల గు రించి సమాచారం ఇచ్చే వారి వివరాలను అత్యంత గోప్యం గా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. బాల్య



వివాహ రహిత పంచాయతీలను ప్రకటించేందుకు 'బాల వివా హ ముక్త భారత్' పోర్టల్‌లో వివరాలను నమోదు చేయా లని తెలిపారు. ఉత్తమంగా పనిచేసే పంచాయతీ కార్యద ర్శులకు, అధికారులకు జిల్లా యంత్రాంగం తరపున ప్రశంసా పత్రాలు, అవార్డులు అంద జేస్తామని, బాల్య వివాహ రహిత జిల్లాగా ఆదిలాబాద్ ను నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయ న కోరారు. అనంతరం బాల్య వివాహాల నిషేధం పై సీఎంపి ఓ లతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేసి, కా ర్యక్రమానికి సంబంధించిన సె ల్ఫీ పాయింట్ వద్ద అధికారు లతో కలిసి ఆయన ఫోటోలు దిగారు. ఈ అవగాహన కార్య క్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, జి ల్లా పంచాయతీ అధికారి ర మేష్, జిల్లా సంక్షేమ శాఖ అధి కారి మిల్కా, డీసీపీఓ రాజేంద్ర ప్రసాద్, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటి సభ్యులు సభ్యులు బాల్ చం దర్, వెంకటస్వామి, సమీర్ ఖాన్, తహశీల్దార్లు, ఎంపిడి ఓ లు, సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఐసిపిఎస్, 1098, సఖి కేంద్రం, సూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# వీడీసీ వారి సంకల్పంతోనే కోనేరు పున ప్రారంభం

**మామడ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** మామడ మండలంలోని పొనకంటి ప్రస్తుత పోన్కల్ గ్రామంగా పిలువబడే ఊరిలో చారిత్రాత్మక కోనేరు పునర్నిర్మాణం పూర్తయింది. నేడు గ్రామ ప్రజలు,భక్తులు, గ్రామ విడిసి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుంది. ఈ పునఃప్రారంభం స్థానిక పవిత్ర జలశయం తిరిగి అందుబాటులోకి వచ్చింది, ఇది పాతా కాలంలో ఉన్నట్లు అనిపించే చారిత్రక నిర్మాణాలకు పునరుజ్జీవం కల్పిస్తోంది. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కోనేరు 18 సంవత్సరాల క్రితం పూడ్చి వేశారు. అయితే గత సంవత్సరం గ్రామ వీడిసి పెద్దలు వెంకటేశ్వర ఆలయం పక్కన ఉన్న కోనేరు పున ప్రారంభమునకు సంకల్పించి, ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగినటువంటి పుష్కరిని ఆవశ్యకత నేటి సమాజానికి తెలియాలనీ, ప్రస్తుత గ్రామ విడిసి ఆధ్వర్యంలో అనేక జాగ్రత్తలతో చెక్కుచెదరకుండా యధావిధిగా మళ్లీ కోనేరు పునర ప్రారంభమునకు సిద్ధం చేశారు. ఈ



వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కన ఉన్న కోనేరు

కార్యక్రమాన్ని నేడు నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. కోనేరులను పునరుద్ధరించి పవిత్రతను కాపాడటం మరియు చారిత్రక కట్టడాలకు పూర్వవైభవం తీసుకురావడం పై గ్రామ ప్రజలు గత సంవత్సరం లో ఉన్న విడిసి సభ్యులను మరియు ప్రస్తుత గ్రామ వీడిసి వారిని అభినందిస్తున్నారు.

# తులం బంగారం అందజేయాలి

ప్రతీ గడపలో కేసీఆర్ ప్రారంభించిన పథకాలు

ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రతీ గడపలో కేసీఆర్ ప్రారంభించిన పథకం ఉందని అన్నారు. అడగకపోయిన, హామీ ఇవ్వకపోయినా కేసీఆర్ తెలంగాణ ప్రజల పట్ల ఆలోచించి పథకాలను ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, నారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రాజు రెడ్డి, రవీందర్, బాబులాల్, రవి, సంజీవ్, రూప్చంద్, అల్లకొండ ప్రశాంత్, సురేందర్ యాదవ్, ఎలుక రాజు, రుక్మన్ సింగ్, రమణ గౌడ్, సుభాష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.





# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి వరంలా కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం

కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. దేశంలోనే ఎక్కడ లేని విధంగా పేదింటి బిడ్డకు ఆసరాగా నిలవాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలను ప్రారంభించారు. ఇప్పుడున్న అధికార కాంగ్రెస్ పార్టీ లక్ష రూపాయలతో పాటు ఇస్తామన్న తులం బంగారం సైతం ఇచ్చి హామీ నెరవేర్చుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ పండరి, జహీర్, పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, అనిల్ జాదవ్ యువసేన అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు శ్రీకాంత్, కృష్ణా, గంగాధర్, నాయకులు రాథోడ్ సురేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైట్ హాల్ట్ బస్సు ప్రారంభం

**మామడ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పొన్కల్ గ్రామానికి నైట్ హాల్ట్ బస్సులు బుధవారం ప్రారంభించారు. ఫిబ్రవరి 7న బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని భట్టాపూర్ ఉపసర్పంచ్ దయానంద్ వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు అధికారులు స్పందించి బస్సు సౌకర్యాన్ని అందుబా టులోకి తీసుకువచ్చారు. బుధవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి బస్సును ప్రారంభించారు. మామడ మండలం పొన్కల్ గ్రామం నుంచి ఉదయం 4:30 గంటలకు బస్సు బయలుదేరి ఏర్గట్ల మండల కేంద్రం మీదుగా ఆర్మూర్, కామారెడ్డి మీదుగా హైదరాబాద్ జేబీఎస్ కు ఉదయం 10:10 గంటలకు చేరుకుంటుందన్నారు. తిరిగి జేబీఎస్ నుంచి ఉదయం 11:15 గంటలకు బయలుదేరి కామారెడ్డి, ఆర్మూర్ కు చేరుకుంటుంది. అనంతరం రాత్రి 8:30 గంటలకు ఆర్మూర్ నుంచి బయలుదేరి ఏర్గట్ల మీదుగా పొన్కల్ గ్రామానికి రాత్రి 10 గంటల వరకు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విడిసి క్యాషియర్ నిమ్మ తోట గంగారెడ్డి,శ్రీ హరి, కొరిపెల్లి ముత్యం రెడ్డి, ఇప్ప గంగా రెడ్డి,పెద్దింటి మధు, ఎర్రన్న, రిటైర్డ్ కండక్టర్ కట్కం సుదర్శన్ తో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.



# ఎట్టకేలకు శిథిలమైన తహసిల్ కార్యాలయానికి విముక్తి

**త్వరలో కొత్త భవన నిర్మాణం**



**ఖానాపూర్ ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 60 కొత్త ఎమ్మార్వో కార్యాలయాలను నిర్మిస్తుందని ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో ప్రకటించారు. ఈమేరకు నిర్మల్ జిల్లాలోని నియోజకవర్గ మండల కేంద్రం అయిన ఖానాపూర్ మండల తహసిల్ కార్యాలయం ఒక యాభై దశాబ్దాల కాలం లో నిర్మించి శిథిలమైన ఈ కార్యాలయానికి విముక్తి కలిగి అదే చోట కొత్త కార్యాలయం త్వరలో నిర్మాణం కాబోతుందని తెలుస్తోంది గత అనేక సంవత్సరాల ప్రతిపాదనలు హామీలు నెరవేరకపోగా అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జుపటేల్ గత కొన్ని నెలల క్రితం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆర్డిఓ రత్న కళ్యాణి అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ లతో పాటు స్థానిక తహసిల్దార్ సుజాత రెడ్డి ల సమక్షంలో కొత్త రెవెన్యూ భవన నిర్మాణానికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిధులు మంజూరు అవుతున్నట్లు ప్రకటించి శంకుస్థాపన సైతం గావించారు ఈ మేరకు కొత్తగా నిర్మాణానికి 60 కార్యాలయాలు ప్రకటించిన రెవెన్యూ మంత్రి జాబితాలో ఖానాపూర్ కు చోటు ఉన్నట్లు తెలుస్తోంది ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే సంబంధిత జిల్లా అధికారులు శిథిలమైన భవనాన్ని కూల్చివేసి ప్రభుత్వ పరంగా టెండర్లు పూర్తి చేయించి వెంటనే నిర్మాణం పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా శిథిలమైన మండల తాసిల్దార్ కార్యాలయానికి విముక్తి కలగడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ను ప్రశంసిస్తున్నారు

# ఆర్జీయూకేటీ విద్యార్థిని వసంతకు ఘన నివాళి



**బాసర ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం– బాసర క్యాంపస్‌లో బుధవారం ఆత్మహత్యకు పాల్పడిన ఈ.1 విద్యార్థిని ఆర్. వసంత మృతి పట్ల విశ్వవిద్యాలయం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. గురువారం క్యాంపస్‌లో విద్యార్థిని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాప సభ నిర్వహించారు. వసంతకు నివాళులు అర్పిస్తూ అందరూ ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ధైర్యంగా ఉండాలని ఉపకులపతి విద్యార్థులను ఉద్దేశించి ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ...ఒక ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థినిని కోల్పోవడం విశ్వవిద్యాలయానికి తీరని లోటు. సమస్యలు ఏవైనా సరే, ప్రాణాలు తీసుకోవడం పరిష్కారం కాదు. విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. మీకు ఏవైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు అధ్యాపకులకు లేదా కౌన్సిలర్లకు చెప్పుకోవాలి. మేము ఛార్జ్ తీసుకున్నప్పటినుంచి ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ వహిస్తున్నామని, అందరూ ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి జీవించినప్పుడు ఇలాంటి సంఘటనలకు చోటుండదని అన్నారు. భగవంతుడు ఆ అమ్మాయి కుటుంబానికి మనస్థైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఓ.ఎస్.డి ప్రొఫెసర్ ఇ. మురళీధర్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ ఒత్తిడికి లోనవ్వకుండా ఒకరికొకరు తోడుగా ఉండాలని, ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని కోరారు. విశ్వవిద్యాలయంలోని వెల్నెస్ సెంటర్ విద్యార్థులకు అందుబాటులో ఉందని, విద్యార్థులకు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు వారితో పంచుకుంటే తగిన పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్స్ డాక్టర్ హ ఎస్.విఠల్, శీలంశేఖర్, డాక్టర్ జి నాగరాజు, టి మధుసూదన్ రెడ్డి, డాక్టర్ బి విజయ్ కుమార్, డాక్టర్ ఎస్ రణధీర్, డాక్టర్ మధుసూదన్ రావు, బి శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మందమర్రిలో పారదర్శకంగా సింగరేణి నివాస గృహాల కేటాయింపు



**మందమర్రి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మిక ఉద్యోగులకు గురువారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నివాస గృహాల ఎంపిక (కౌన్సిలింగ్) ప్రక్రియ నిర్వహించారు. ఏరియా పరిధిలో ప్రకటించిన 101 నివాస గృహాలకు సమానంగా 101 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. సేవా జ్యేష్ఠత (సీనియార్టీ) ప్రాతిపదికన పారదర్శకంగా నిర్వహించిన కౌన్సిలింగ్‌లో తొలి దశలో 17 మంది మందమర్రి ఏరియా ఉద్యోగులకు గృహాలను కేటాయించినట్లు వెల్లడించారు. మొత్తం ప్రక్రియను స్పష్టమైన ప్రమాణాలతో, అందరి సమక్షంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి కార్తీక్, సివిల్ కార్యనిర్వాహక ఇంజనీర్ రాజు, నిర్వహణ శిక్షణార్థి శ్యామ్, కార్యాలయ

# ఖానాపూర్ లో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీల ఉపవాసాలు ప్రార్థనలు



**ఖానాపూర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ):** ముస్లిం మైనార్టీల పండగల్లో అత్యంత పవిత్రమైన రంజాన్ పండగ గత వారం క్రితం ప్రారంభమైంది ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో మైనార్టీ ముస్లిం సోదరులు రంజాన్ సందర్భంగా ఉపవాసాలు ఉండి రోజంతా ఐదుసార్లు ఆయా మజీద్లలో ప్రత్యేక ప్రార్థనలతో అల్లాను కొలుస్తూ ఉదయాన ప్రారంభించిన ఉపవాసాన్ని అత్యంత నిష్ఠతో మంచినీళ్లు సైతం సేవించకుండా 30 రోజుల పాటు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల పైచిలుకు నమాజ్తో ఉపవాసాన్ని విడిచి రాత్రిళ్ళు ఇష్టమైన ఆహారాన్ని తీసుకోవటం ఆనవాయితీ కాగా ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ మండల కేంద్రంలో గల అంగడి బజార్ మజీస్తోపాటు కొత్త బస్టాండ్,ఇంద్ర నగర్ కరీం కాలనీ,పద్మావతినగర్ సుభాష్ నగర్ లోని మదిన కాలనీ లతోపాటు అతి పురాతనమైన శ్రీరామ్ నగర్ లలో గల మజీదులలో అల్లా ప్రార్థనల అనంతరం ఆయా మైనార్టీ ఉర్దూ భవనాల్లో ఖురాన్ పఠనాన్ని వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు మత పెద్దల సమక్షంలో వంద లాదిమంది ఖురాన్ లో గల భక్తిని చాటుతున్నారు నియోజకవర్గంల్లో ముఖ్యంగా కడెం జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి మండల కేంద్రాల్లోనూ యధావిధిగా ముస్లిం మైనార్టీలు ఉపవాస రోజాప్రార్థనలు కొనసాగిస్తున్నారు ప్రభుత్వపరంగా రంజాన్ ను పురస్కరించుకొని ముస్లిం మైనార్టీలకు ఆయా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలలో సంస్థల్లో ఉద్యోగులకు రంజాన్ నమాజ్ సమయ,సారాన్ని బట్టి వె సులుబాటు కల్పిస్తూ ఇఫ్తార్ విందులతో పాటు రంజాన్ తోఫాలను సైతం బహుకరించనున్నారు ముస్లిం మైనార్టీలకు పవిత్రమైన రంజాన్ మాసం నెల రోజుల్లో నేటితో పది రోజులు ముగిసిపోనుంది.

# పరీక్షా కేంద్రం తనిఖీ

**జన్నారం, ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష జరుగుతుండగా మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రయ్య, ఫ్లయింగ్ స్క్వాడ్ శంకర్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేసి దొరికినట్లైతే భవిష్యత్తు నాశనం అవుతుందని కావున మంచిగా చదువుకొని పరీక్షలు రాయాలని సూచించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు 142 మంది విద్యార్థులకు 138 మంది విద్యార్థులు హాజరయ్యారని, నలుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని ప్రభుత్వ జూనియర్ కళాశాల షిఫ్ సూపరిండెంట్ బాపూరావు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గట్టు వెంకటస్వామి తెలిపారు



# ఖానాపూర్ మున్సిపాలిటీ పాలకవర్గంపై ఉత్కంఠ

- రెండుసార్లు వాయిదా
- కోన్ బనేగా చైర్మన్?
- ఖరారు కానీ తేదీ
- ప్రమాణ స్వీకారం చేయని బిజెపి,బిఆర్ఎస్ నూతన కౌన్సిలర్

**ఖానాపూర్ ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి ):** ఇటీవల జరిగిన పట్టణ మున్సిపాలిటీల ఎన్నికల్లో నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన 12 మంది వార్డ్ కౌన్సిలర్లను పట్టణ ప్రజలు వినిత తీర్పునిచ్చి అధికార పార్టీకి మూడు స్వతంత్ర అభ్యర్థి ఒకరు కాగా ఫలితాల అనంతరం కాంగ్రెస్ లో చేరిపోగా ఈ లెక్కన కాంగ్రెస్కు నాలుగు టిఆర్ఎస్ కు నాలుగు బిజెపికి నాలుగు చొప్పున తీర్పులిచ్చి మూడు పార్టీలను ముప్పు తిప్పలు పెట్టారన్నది నిజం మ్యాజిక్ ఫిగర్ ఎవరికి రాకపోగా ఫిబ్రవరి 11న ఎన్నికలు 13న ఓట్ల లెక్కింపు జరగడంతో గెలిచిన అభ్యర్థులంతా ఆయా పార్టీలకు చెందిన నాయకులు క్యాంపులకు తెర తీసి 16న జరగనున్న చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపికకు ఏ పార్టీకి తోచిన విధంగా ఆ పార్టీ బడా నాయకులతో పాటు మండల స్థాయి నాయకులు తమ తమ పార్టీలకు చెందిన చైర్మన్ వైస్ చైర్మన్ ను ఎన్నుకునేందుకు లేదా టిఆర్ఎస్ బిజెపి పార్టీలు కలిసి అధికార కాంగ్రెస్కు చెక్ పెట్టి తలా కొన్నాళ్లు అధికారాన్ని పంచుకున్నారన్న పుకార్లతో 16న జరిగిన ప్రమాణ స్వీకారాలు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీల ఆధ్వర్యంలో నిర్వహించారు అయితే అధికార పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లతోపాటు స్వతంత్ర అభ్యర్థి అధికార పార్టీకి మద్దతుతో స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో ప్రమాణ స్వీకారం నూతన కౌన్సిలర్లు చేశారు అయితే మిగతా బీజేపీ బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు 8మంది రాకపోవడంతో చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక మరుసటి రోజు 17 తేదీకి వాయిదా వేశారు తిరిగి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు గడువున్న అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు హాజరుకాగా రెండవసారి సైతం బిజెపి టీఆర్ఎస్ సభ్యులు హాజరు కాలేదు దీంతో స్థానిక ఎన్నికల అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు



### ఇప్పటికీ ఖరారు కానీ తేదీ

రెండుసార్లు వాయిదా పడడంతో మూడోసారి తేదీని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రకటించనున్నందున ఇప్పటికీ తేదీ ప్రకటించకపోవడంతో కౌన్ బనేగా చైర్మన్ అన్న మీ మామంసంలో పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు . ఇంకా బిజెపి రాజకీయాలే కొనసాగించగా అధికార పార్టీకి చెందిన మద్దతిచ్చిన కౌన్సిలర్ తో పాటు నలుగురు పట్టణంలో స్వతంత్రంగా సంచరిస్తున్న ప్రతిపక్షాలైన బిజెపి టిఆర్ఎస్ లో ఎటు తేల్చుకోలేక పట్టణ మున్సిపాలిటీ ఏర్పాటుకు జాప్యం చేస్తూ ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నారు అధికార పార్టీకే లిలిచైర్మన్ లి'వైస్ చైర్మన్ లిలిస్థానిక ఎమ్మెల్యే జిల్లాలి పార్టీ అధ్యక్షులు బొజ్జపటేల్ వెల్లడి నిర్మల్ జిల్లాలోని నిర్మల్ బైంసా మున్సిపాలిటీలు పూర్తిస్థాయిలో పాలకవర్గాలు ఏర్పడగా ఖానాపూర్ మున్సిపాలిటీ వాయిదా పడి ఆగిపోవడం పాఠకులకు విది తమే కాగా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు బొజ్జు పటేల్ రెండుసార్లు హాజరైన దరిమిలా కచ్చితంగా అధికార పార్టీ మున్సిపల్ పీఠం దక్కించుకుంటుందని చైర్మన్గా తమ పార్టీకి చెందిన వారి అవుతారని ప్రజల ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ప్రతిపక్ష పార్టీలైన బి ఆర్ ఎస్ బిజెపి లు రెండుసార్లు కల్పించిన సమయంలో ప్రమాణ స్వీకారాలు చేయకపోవడం ఇంకా దోబూచులాడడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు

# కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలి

**ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బానావత్**

**జన్నారం,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి):**కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బానావత్ విద్యార్తులకు సూచించారు. గురువారం రోజున మండల కేంద్రంలోని పి.ఎం.శ్రీ బాలికల ఉన్నత పాఠశాల జన్నారం యందు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పై ప్రేరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు దగ్గర వస్తున్న కొద్ది పిల్లల్లో ఒత్తిడి, భయం పెరిగి ఆందోళన చెందుతారు, సమయ ప్రణాళిక చేసుకోకపోవడం,చదివినది సంపూర్ణంగా అర్థం కాకపోవడం, పరీక్ష ఫెయిలవు తానేమోనని భయం,మంచి మార్కులు వస్తాయో లేదో అనే భయం, తల్లిదండ్రుల నుండి ఉపాధ్యాయుల నుండి ఒత్తిడి, ఇలాంటి కారణాల చేత విద్యార్థులు ఆందోళన చెందుతారని,ఈ పరీక్షల భయాన్ని దూరం చేసుకోవాలంటే "ఎగ్జామ్ ఫియర్.. నీ డియర్" అనుకోవాలి, అప్పుడే పరీక్షలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా విజయవంతంగా రాస్తారు అని అన్నారు. విద్యార్థులు పరీక్షలు ఆనందంగా రాయాలంటే ప్రధానంగా 4్రా చిట్కాల (పీస్, ప్లాన్, ప్రిపరేషన్, ప్రజెంటేషన్) ను పాటించగలిగితే పిల్లలు పరీక్షలు ఒత్తిడి లేకుండా అద్భుతంగా రాస్తారు అని వారు తెలిపారు. చదువుపై నమ్మకం పెట్టుకోవాలని, లోతైన శ్వాసతో మనస్సు ప్రశాంతంగా ఉంచుకోవాలి, ఇతరులతో పోలికలు చేసుకోకుండా, సమయ ప్రణాళిక, విషయ ప్రణాళిక, మరియు సంసిద్ధతను ఏర్పరచుకొని పరీక్ష గదిలో






మంచి ప్రదర్శన ఇవ్వాలని వారు కోరారు. పరీక్షకు వెళ్లే రోజు ఉదయాన్నే సంతోషంగా నిద్రలేవాలని,పరీక్షకు కావలసినవి ముందు రోజు సాయంత్రానికి సర్దుకోవాలని, తేలికపాటి అల్పాహారం తీసుకోవాలి,40 నిమిషాల ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకునే విధంగా ప్రణాళిక చేసుకోవాలి, గదిలో కూర్చున్నాక ఐదు నిమిషాల పాటు దీర్ఘంగా శ్వాస తీసుకుని వదలాలి, ప్రశ్నిపత్రాన్ని పూర్తిగా చదివి అందులోనుండి బాగా వచ్చినటువంటి జవాబుతో ప్రారంభించాలి,అన్ని ప్రశ్నలకు చక్కని దస్తూరితో సమాధానాలు రాయాలని అన్నారు. చివరి ఐదు నిమిషాలు పేపర్ ని మొదటి నుండి చివరి వరకు పరిశీలించాలి, ఎగ్జామ్ హాల్ నుండి బయటకు వచ్చాక రాసినటువంటి జవాబు పత్రం గురించి చర్చించ వద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోళ్ళ రామన్న, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# నూతన హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ

**పెంచికల్‌పేట, ఫిభ్రవరి 26: ప్రజాజ్యోతి:** కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట మండలంలోని బొంబాయి గూడ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని శాసనమండలి సభ్యులు (ఎం ఎల్ సి) దండే విఠల్ సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీకి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, గ్రామాభివృద్ధి గురించి స్థానికులతో ముచ్చటించారు. భక్తిభావం వల్ల గ్రామాల్లో ఐకమత్యం పెరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం గ్రామ ప్రజలు ఎం ఎల్ సి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# 15వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్లా స్వంత నిధులతో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 26 ప్రజా జ్యోతి:** 15వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్లా భాయ్ గారు తన వ్యక్తిగత నిధుల ద్వారా వార్డు లోని పాత, నష్టపోయిన స్ట్రీట్ లైట్స్‌ను మరమ్మత్తు చేసి, కొత్త లైట్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ చర్యతో రాత్రిపూట వాకింగ్ మరియు రోడ్డు ప్రయాణాలు మరింత సురక్షితం అయ్యాయని స్థానికులు తెలిపారు. కౌన్సిలర్ అబ్దుల్లా భాయ్ మాట్లాడుతూ, "నా స్వంత వనరుల ద్వారా ప్రజలకు సౌకర్యం కల్పించడం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా వార్డు లోని ప్రజలకు భద్రత, సౌకర్యం అందించడమే నా చిన్న ప్రయత్నం" అని పేర్కొన్నారు. అమర్చిన స్ట్రీట్ లైట్స్‌లో మున్సిపాలిటీ ఎలక్ట్రిషన్ సహకరించినందుకు కౌన్సిలర్ ధన్యవాదాలు తెలిపారు. "ఇవాళ అమర్చిన లైట్స్ తో పాటు, వార్డు లోని ఇతర సమస్యలను గుర్తించి, వాటిని త్వరగా పరిష్కరించేందుకు పని చేస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు. వార్డు ప్రజలు ఈ చర్యను ప్రశంసిస్తూ, "కౌన్సిలర్ తన సొంత నిధుల ద్వారా ప్రజల బాగునాటానికి ముందుకు వచ్చినందుకు సంతోషం. ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరుగుతుండాలి" అన్నారు. ప్రతినిధులు మరియు స్థానిక మున్సిపాలిటీ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, కౌన్సిలర్ భాయ్ తో కలిసి పని చేసిన ఎలక్ట్రిషన్ మరియు మద్దతుదారుల కృషిని గుర్తించారు. వార్డు రోడ్లలో సురక్షిత, ప్రకాశవంతమైన వాతావరణం ఏర్పడినందుకు స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 26, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రమాదాల నివారణల భాగంగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు



ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటుఎ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.డి.సి.పి. మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20 శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, జిల్లాలో హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# మంచిర్యాల జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపికలు

**గుర్రాల హనుమంత రెడ్డి, మంచిర్యాల జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి**

**మంచిర్యాల, 26, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణా వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల ఆదేశాల మేరకు స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి గుర్రాల హనుమంత రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు మొదటగా మండల స్థాయిలో తేది 13,మార్చి ,2026 నుంచి 17,మార్చి ,2026 లోపు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కేంద్రంలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీలు 30.,మార్చి ,2026 న జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానం,( జెడ్.పి.హెచ్. స్ బాలుర పాఠశాల వెనకాల) (బస్టాండ్ పక్కన) మంచిర్యాల యందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అర్హులు అయిన విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్ రెజి స్ట్రేషన్ కోసం ఫ్రెఖాం:౯/స్రంర్.వశ్రీఖఅన్రుఖఖు.స్రశీజ.అఅ/- వెబ్‌సైట్‌లో ఈ నెల 26 నుంచి 04.,మార్చి 2026 లోపు పేరు నమోదు చేసుకోవాలన్నారు .అర్హతలను వివరించారు . ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థుల వయస్సు 4వ తరగతి లో ప్రవేశం కొరకు 8 సంవత్సరాలలోపు ఉండాలని, అనగా 01, సెప్టెంబర్ ,2017 నుండి 31, ఆగస్ట్ ,2018 మధ్యలో జన్మించి ఉండాలని, మూడవ తరగతి పూర్తి చేసుకొని నాల్గవ తరగతి చదువబోతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని వివరించారు .మండల స్థాయిలో ఎంపికైన



విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలు తేది 28, మార్చి ,2026 న మంచిర్యాల జిల్లా కేంద్రం లో నిర్వహించబడుతాయని తెలిపారు .మండల మరియు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ధృవపత్రాలు ఒరిజినల్ అలాగే జిరాక్స్ కాపీలతో తీసుకురావాలన్నారు .ప్రస్తుత పాఠశాల నుంచి వయస్సు నద్ స్టడీ సర్టిఫికేట్ ఎం ఆర్ ఓ / పంచాయతీ / మున్సిపాలిటీ / కార్పొరేషన్ నుండి జనన నమోదు ధృవీకరణ పత్రం, 3వ తరగతి పురోగతి నివేదికల కాపీలు, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం, ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు గా వివరించారు .జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఎంపిక కొరకు నిర్వహించబడే పరీక్షలను వివరించారు .ఆన్త్రోపో మెట్రిక్ పరీక్షల ప్రకారం ఎత్తు, బరువు ఉన్నలని, మోటార్ క్వాలిటీస్ టెస్ట్ ల ప్రకారం 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6 ఐ 10 మీటర్ షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, కేజీ మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్స్ రన్, మెడికల్ టెస్ట్ తో ఏజ్ వెరిఫికేషన్ ఉంటుందని మంచిర్యాల జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి (డి వై ఎస్ ఓ ) తెలిపారు .



# పక్షి సంరక్షణ కై తగు చర్యలు-అటవీ శాఖా అధికారులు


**పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి:26.ప్రజాజ్యోతి:** పెంచికల్ పేట్ మండలంలోని కమ్మర్గాం పరిసర ప్రాంతం అయిన రాబందుల గుట్ట వద్ద అటవీ బీట్ అధికారుల ట్రేనీ బ్యాచ్ ఈ రోజు క్షేత్ర పర్యటనలో భాగంగా పెంచికల్పేట్ రేంజ్ పరిధిలో గల రాబందుల ఆవాసం రాఫ్ గుట్ట ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. కోర్స్ డైరెక్టర్ సాహూ కూడా వీరితో ఉన్నారు. ఎఫ్ ఎస్ ఓ జగన్మోహన్ గౌడ్ శిక్షణ బీటాధికారులకు రాబందుల ఆవాసం గురించి రాబందుల ప్రాముఖ్యత అవి అంతరించిపోతున్న విధానం వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.

# శివకేశవనగర్ ప్రాథమిక పాఠశాల సందర్శన



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలోని శివకేశవనగర్ ప్రాథమిక పాఠశాలను ఉప సర్పంచ్ దీపక్ ముండే స్వయంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్శనలో స్థానిక వార్డ్ సభ్యులు వికాస్ చావహాన్, సదశివ్ పటేల్ గులాబ్ కూడా పాల్గొన్నారు. వారు విద్యార్థుల హాజరు, బోధనా విధానం, తరగతి గదుల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం వంటి అంశాలను పరిశీలించారు. దీపక్ ముండే పాఠశాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా పరిసరాలు కల్పించాలని సూచించారు. పాఠశాల వాతావరణం, సౌకర్యాల ఆధారంగా ప్రతిపాదిత మార్పులు సమగ్రంగా అమలు చేస్తే, విద్యా ప్రమాణాలను మరింతగా పెంచగలమని ఉప సర్పంచ్ అన్నారు.

# ఆసిఫాబాద్‌లో సైబర్ దుండగులు: జిమ్ నిర్వాహకుడి ఖాతాల నుంచి రూ.09 లక్షల చోరీ”



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన ఖండ్రే విశాల్, పవర్ జిమ్ నిర్వాహకుడు, తన బ్యాంక్ ఖాతాల నుండి సుమారు రూ.09 లక్షల నష్టాలు ఎదురయ్యాయనే షాక్‌లో ఉన్నట్లు చెప్పారు.విశాల్ వివరాల ప్రకారం, రెండు రోజుల క్రితం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో అతని మొబైల్ ఫోన్లో అనేక సందేశాలు ఒక్కసారిగా వచ్చినట్లు గుర్తించారు. అదే సమయంలో, అతని ఖాతాల నుండి రూ500 నుంచి రూ50,000 వరకు ఆన్‌లైన్ లావాదేవీలు తన అనుమతివల్ల కాని స్థితిలో జరగాయని ఆయన ఆరోపించారు. విశాల్ ఫిర్యాదులో, ఎలాంటి ఆన్‌లైన్ లింక్‌లు క్లిక్ చేయలేదని, ఎలాంటి లావాదేవీలు చేయలేదని తెలిపారు. అయినప్పటికీ, సైబర్ దుండగులు అతని ఖాతాల నుంచి డబ్బులు దొంగిలించారని పేర్కొన్నారు. పోలీసులు ఈ ఘటనపై దృష్టి పెట్టి దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ క్రైమ్ విభాగం, బ్యాంక్ ట్రాన్సాక్షన్ నోటిఫికేషన్లను పరిశీలిస్తూ, బాధితుడి హక్కుల పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విశాల్ తనకు న్యాయం కావాలని కోరుతూ, సంబంధిత అధికారుల వద్ద ఫిర్యాదు చేశారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 26, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యాచరణ సిద్ధం చేయగలరు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు లతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై దేవాదాయ, పోలీస్, రెవెన్యూ, వైద్య, విద్యుత్, మత్స్య, నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా జిల్లాలోని గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కర ఘాట్ల ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచరణ సిద్ధం చేయాలని తెలిపారు. అధిక సంఖ్యలో మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరంలో పుష్కర స్నానాలు ఆచరిస్తారని, తరువాత గూడెంలో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్థానాలకు హాజరవుతారని తెలిపారు. పార్కింగ్, హోల్డింగ్ ఏరియా, పండల్ ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజా రవాణా వ్యవస్థ, డ్రోన్ ద్వారా పర్యవేక్షణ, పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్, త్రాగునీటి ఏర్పాట్లపై ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, ఈ విషయమై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రితో సమీక్ష ఉంటుందని తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో



ప్రతిపాదనలు, కార్యచరణ సిద్ధం చేసి అందించాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఈ క్రమంలో మంచిర్యాలలో 2 లక్షల మంది, వేలాలలో 50 వేల మంది, చెన్నూరు ప్రాంతంలో సైతం అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. నీటిపారుదల శాఖ నివేదిక ఆధారంగా నూతన ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కార్యచరణ రూపొందించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో పుష్కర స్నానాల ప్రాంతాలలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని, పుష్కరాల నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు అంచనాలకు మించి భక్తులు వచ్చే అవకాశం ఉందని, కార్యచరణ రూపొందించడంలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో కార్యచరణ రూపొందించాలని, పుష్కరాల సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తదనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. పుష్కర ఘాట్ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# చాకచక్యంగా దొంగల పట్టు






- **ప్రజల్లో నమ్మకం పెంచిన పోలీసులు**
- **కాగజ్‌నగర్‌లో దొంగల గ్యాంగ్ అరెస్ట్**
- **18 తులాల బంగారం 500 గ్రాముల వెండి స్వాధీనం**
- **ఎస్పీ నితికా పంత్ వెల్లడి**

**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి26 (ప్రజా జ్యోతి):** కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో ఇటీవల వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో పట్టణ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కీలక నిందితులను అరెస్టు చేసి దొంగిలించిన నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు అధికారి నితిక పంత్ కాగజ్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 18 తులాల బంగారం దొంగతనానికి గురికాగా, అందులో 11 తులాల బంగారు నగలను పోలీసులు రికవరీ చేసినట్లు తెలిపారు. అలాగే కిలో వెండి దొంగిలించగా, అందులో 500 గ్రాముల (అరకిలో) వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన 5 తులాల బంగారం, మరో 500 గ్రాముల వెండి రికవరీ చేయాల్సి ఉందన్నారు. ఈ కేసులో ఏ1గా ఇర్షద్ పాషా (జెసిబి డ్రైవర్, సుభాష్ చంద్రబోస్ కాలనీ), ఏ2గా షేక్ అంజద్ (సెంట్రింగ్ వర్క్, సర్ సిల్క్ కాలనీ), ఏ3గా మీర్జా సోహెల్ బేగ్ (జెసిబి డ్రైవర్, చింతగూడ) లను అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టణంలో ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లిన వారి వివరాలు సేకరించి వరుస దొంగతనాలు చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఏ4 గా బాలాజీ నగర్‌కు చెందిన చిలుకూరి శ్రీకాంత్ (నగల మరమ్మతుదారుడు) దొంగిలించిన నగలను మార్పులు చేసి విక్రయాల్లో సహకరించినట్లు తెలిపారు. అయితే నష్టపోయిన బాధితుల వివరాలు, దొంగిలించిన నగలను కొనుగోలు చేసిన వ్యాపారుల వివరాలు వెల్లడించలేదు. దొంగతనాలను ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ ప్రేమ్ కుమార్, ఎస్సై సుధాకర్ మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. పోలీసులు చేపట్టిన దర్యాప్తుతో ప్రజల్లో నమ్మకం పెరిగిందని ఆమె పేర్కొన్నారు.

## జల్సాల కోసం దొంగతనాలు యువకుడు అరెస్ట్.




**మందమర్రి, ఫిబ్రవరి 26( ప్రజాజ్యోతి ):** జల్సాల కోసం వరుసగా రెండు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడిన యువకుడిని మందమర్రి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 14.4 గ్రాముల బంగారం, 14 తులాల వెండి పట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు మందమర్రి ఎస్సై, జి. నరేష్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, స్థానిక యువకుడు జనవరి 30న రెండు ఇళ్లలో చోరీ చేసి సుమారు రూ.25 వేల నగదుతో గోవా వెళ్లి జల్సాలు చేశాడు. డబ్బులు అయిపోవడంతో మిగిలిన బంగారాన్ని అమ్మేందుకు తిరిగి వచ్చిన సమయంలో ముందస్తు సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.లక్షకు పైగా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

## విద్యావంతులు, నైతిక నాయకులు రాజకీయాల్లోకి రావాలి

**కృష్ణ రాంటెకే పిలుపు**



**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి26 (ప్రజా జ్యోతి):** భారతదేశం ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశం. ప్రజల చేత ఎన్నుకోబడే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. అయితే ప్రస్తుతం రాజకీయాల్లో డబ్బు, మద్యం, అవినీతి ప్రభావం పెరుగుతోందని రాష్ట్ర వనరుల వ్యక్తి కృష్ణ రాంటెకే ఆందోళన వ్యక్తం చేశారు. విద్యావంతులు, నైతికంగా నిజాయితీ గల వ్యక్తులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

**ఎందుకు విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి?**

సమాజ సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టే నాయకులు ప్రజా సమస్యలను సమర్థంగా అర్థం చేసుకొని పరిష్కార మార్గాలను చూపగలరు. నిజాయితీ, పారదర్శకత వంటి విలువలను కాపాడుతూ ప్రభుత్వాన్ని మరింత జవాబుదారీగా మార్చగలరు. సామాజిక అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, అవినీతి నిర్మూలన వంటి అంశాల్లో వారు కీలక పాత్ర పోషిస్తారని కృష్ణ రాంటెకే అభిప్రాయపడ్డారు.

**డబ్బు, మద్యం ప్రభావం ప్రజాస్వామ్యానికి ముప్పు**

ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం ప్రభావం పెరగడం వల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఇది అవినీతిని పెంచి ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని, సామాజిక అభివృద్ధి మందగింపుకు కారణమవుతోందని అన్నారు. ప్రజల సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత ప్రయోజనాలు ముందుకు వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

మార్పు కోసం తీసుకోవాల్సిన చర్యలు విద్యావంతులను రాజకీయాల్లోకి రానిచ్చే వాతావరణం కల్పించాలి. పాఠశాల స్థాయి నుంచే నైతిక విలువలపై దృష్టి పెట్టాలి. అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో రాజకీయ అవగాహన పెంచి బాధ్యతాయుత ఓటింగ్‌కు ప్రోత్సహించాలి. భారత ప్రజాస్వామ్యం బలపడాలంటే విద్యావంతులు, నైతికంగా నిజాయితీ గల నాయకులు ముందుకు రావాలని, ప్రజలు కూడా విలువల ఆధారంగా నాయకులను ఎన్నుకోవాలని కృష్ణ రాంటెకే పిలుపునిచ్చారు.

# కీలక ఖనిజరంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యం

- ప్రభుత్వ, ప్రైవేటు ఖనిజ పరిశ్రమలు కలిసి పనిచేస్తే కీలక ఖనిజరంగంలో మనదే అగ్రస్థానం
- కీలక ఖనిజ రంగ అభివృద్ధికి తన వంతుగా సింగరేణి కృషి




**హైదరాబాద్ లో మంచిర్యాల, 26, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** నేటి ఆధునిక ప్రపంచంలో కీలక ఖనిజాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఈ రంగంలో భారత్‌ను స్వయం సమృద్ధి దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేంద్ర నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కమిటీ అభిప్రాయపడింది. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గురువారం కమిటీ ఛైర్మన్ డా. డీకే సింగ్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో దేశంలో కీలక ఖనిజాల అవసరం, లభ్యత, అన్వేషణ అవకాశాలు, ప్రభుత్వ మైనింగ్ సంస్థలు తీసుకోవాల్సిన చొరవ, బాధ్యతలపై లోతైన చర్చ జరిగింది. ఈ సమావేశంలో కమిటీ మెంబర్ సెక్రటరీ, నీతి ఆయోగ్ డిప్యూటీ అడ్వైజర్ (మినరల్స్) ఆర్. శరవణభవన్‌తో పాటు సభ్యులుగా ఉన్న ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సింగరేణి సీఎండీ సభ్యుడిగా ఉండటంతో, ఈ సమావేశాన్ని సింగరేణి ఆతిథ్యంలో నిర్వహించారు. సమావేశానికి స్వాగతం పలికిన సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ, దేశంలోని ప్రాథమిక మరియు ద్వితీయ కీలక ఖనిజ వనరులను గుర్తించి వినియోగంలోకి తేవడానికి ఏర్పాటు చేసిన ఈ కమిటీ దేశ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ దిశగా సింగరేణి సంస్థ తన సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల ఓవర్‌బర్డెన్ మట్టి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే ఫ్లై యాష్, బాటమ్ యాష్‌లలో దాగి ఉన్న క్రిటికల్ మినరల్స్‌ను వెలికితీయడానికి కృషి చేస్తామని, జాతీయ కీలక ఖనిజ అవసరాల సాధనలో సింగరేణి తన బాధ్యతను నిర్వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సోలార్ విద్యుత్, బ్యాటరీ ఆధారిత వాహనాలు, ఎలక్ట్రానిక్స్ విస్తరణ, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల అవసరం వేగంగా పెరుగుతోందని తెలిపారు. దేశంలో వనరులు ఉన్నప్పటికీ మైనింగ్ పరిమితంగా ఉండటంతో ప్రస్తుతం విదేశాల నుంచి దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోందని పేర్కొన్నారు. రానున్న కాలంలో వినియోగం మరింత పెరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ/ప్రైవేటు మైనింగ్ సంస్థలు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ నుంచి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, జీఎం (కో-ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (ఎక్స్‌ప్లోరేషన్) బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. అదనంగా ఐఎంఎంటీ, కోల్ ఇండియా, సీఎస్ఐఆర్‌సీఈసీఆర్ఐ (కరైకుడి), గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, అదానీ, వేదాంత, లాయిడ్ మెటల్స్, హిందాల్కో, హిందుస్తాన్ జింక్, సన్ టెక్నాలజీస్ (చెన్నై) తదితర సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

# కాగజ్‌నగర్‌లో లారీ, ట్రక్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం

**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి26 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ పట్టణంలో లారీ మరియు ట్రక్ డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించనున్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని కాగజ్‌నగర్ టౌన్ పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమం శుక్రవారం 27-02-2026 వ రోజున ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఎస్‌పిఎమ్ హెచ్‌ఆర్‌డీ భవనంలో జరుగనుంది. లారీ, ట్రక్ డ్రైవర్లు మరియు క్లీనర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నితిక పంత్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రత, బాధ్యతాయుత డ్రైవింగ్‌పై డ్రైవర్లకు అవగాహన కల్పించనున్నారు. అనంతరం ఆమె శిబిరాన్ని ప్రారంభించనున్నారు. దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్ల ఆరోగ్యం కాపాడటం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# విద్యార్థుల సంక్షేమానికి ఉప సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ



**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలోని కేబీవీ (ఖ+దీఎ) ను వాంకిడి ఉప సర్పంచ్ ముండే దీపక్ గురువారం సందర్శించారు. ఉదయం 9:30 గంటలకు విద్యార్థుల ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని, ఉప సర్పంచ్ విద్యార్థులతో కలసి ప్రార్థనలో భాగమయ్యారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహిస్తూ, అభ్యర్థులకు మేలు సూచనలు చేశారు. సందర్శనలో ప్రధానంగా విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం మరియు భోజన సదుపాయాలపై సమీక్ష జరిగింది. భోజన నాణ్యత, పోషకాహార అంశాలు, అలాగే సౌకర్యాల సమగ్రతపై ఉప సర్పంచ్ చర్చించారు. విద్యార్థుల అభ్యర్థనలు, అవసరాలు, సమస్యలను కూడా ఉప సర్పంచ్ ముందుకు తీసుకురావడం జరిగింది. ముండే దీపక్ విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, మరియు విద్యా అభివృద్ధిని ధ్యానంలో ఉంచుతూ, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కేబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పంచాయతీ అధికారులు ఈ సందర్శనతో సంతోషం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యనిర్వాహకులు భోజనాలు, అల్పాహారం సౌకర్యాలను మరింత మెరుగుపరచే పనులు ప్రారంభించనున్నారు.

# బోనమెత్తిన వడ్డెర మహిళలు

- గుట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు

**జన్నారం,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి):** గుట్ట మైసమ్మ వద్ద పూజల సందర్భంగా జన్నారం,పొనకల్ గ్రామాలకు చెందిన వడ్డెర మహిళలు శుక్రవారం రోజున బోనమెత్తి మొక్కులు తీర్చుకున్నారు.మండల కేంద్రంలోని రామాలయం నుండి ప్రెస్ క్లబ్ వెనకాల ఉన్న గుట్ట మైసమ్మ దేవాలయం వరకు డప్పు చప్పులతో నృత్యాలు చేసుకుంటూ బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పొనకల్,జన్నారం సర్పంచ్ లు జక్కు సుష్మ భూమేష్, అజ్మీర కళావతి నందు నాయక్,హరిహర భారత్ గ్యాస్ యజమాని మిక్కిలినేని రాజశేఖర్ లు గుట్ట మైసమ్మ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించే మొక్కులు తెరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పొనకల్, జన్నారం గ్రామాలకు చెందిన వడ్డెర కుల పెద్దలు,కులస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

